

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు (వార్త 2లో)




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 30 | ఆగస్టు | 2023 | పేజీలు : 9





# బిఆర్ఎస్‌కు తుమ్మల గుడ్‌బై..?

- రేపు రాజీనామా ప్రకటించే అవకాశం
- సెప్టెంబర్ 6న కాంగ్రెస్‌లోకి వెళ్లే ఛాన్స్
- సమాలోచనలు జరుపుతున్న తుమ్మల వర్గీయులు
- పలు పార్టీల నాయకులు సంఘీభావం

**ఖమ్మం, ఆగస్టు 29(మనం బ్యూరో) :** మాజీ మంత్రి తుమ్మల నా గేశ్వరరావు బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పినట్టేనని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. గురువారం ఆ పార్టీకి తుమ్మల రాజీనామా చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో కాంగ్రెస్‌లోకి చేరతారని, సెప్టెంబర్ 6న ముహూర్తం కుదిరిందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా టికెట్ రాని తుమ్మలకు పలు పార్టీల నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. 1983 నుండి 2లో..



# వరద బాధితులకు గృహ వినియోగ వస్తువుల పంపిణీ

## మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, ఆగస్టు 29(మనం బ్యూరో) :** స్థానిక నయాబజార్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మున్నేరు వరద బాధితులకు ఐటీసీ వారి సహకారంతో గృహ వినియోగ వస్తువుల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, బాధితులకు వస్తువులు పంపిణి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, మునుపెన్నడూ చూడని వరదలు మనం చూశామని, రాత్రికి రాత్రి వరద తీవ్రత ప్రమాద స్థాయికి చేరుకుందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గ 2లో..

# ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కారించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29 (మనం ప్రతినిధి) :** ధరణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తహసిల్దారులను ఆదేశించారు . మంగళవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ధరణి , బృహత్ పల్లె పకృతి వనాలు , మీ సేవా , పెండింగ్ మీ సేవా ధృవీకరణ పత్రాలు , జిఓ నెం . 58 , 59 , 76 , సీతమ్మ సాగర్ , దేవాదాయ , రెవిన్యూ , అటవీభూములపై రెవిన్యూ , అటవీ , దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాసుబుక్కులో కరెక్షన్లు కొరకు వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని చెప్పారు . ధరణి ఫైళ్లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని , కూలంకషంగా పరిశీలించిన తదుపరి మాత్రమే సిఫారసు చేయాలని చెప్పారు . ఇప్పటివరకు ఉన్న దరఖాస్తులు రానున్న 15 రోజుల్లో మొత్తం క్లియర్ చేయాలని చెప్పారు . దరణి మాడ్యూల్లో దరఖాస్తు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు . భూ సమస్యల పరిష్కారం కొరకు సుదూర ప్రాంతాల నుండి ప్రజలు ప్రజావాణికి వస్తున్నారని , మీ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు




పరిష్కరిస్తే ప్రజలు ఇంత దూరం రావాల్సిన అవసరం ఉండదని చెప్పారు . ఏదేని దరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలో అందుకు కారణాలను చెల్లిస్టులో నమోదులు చేయాలని చెప్పారు . ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా డాక్యుమెంట్లు ఫర్ఫెక్టుగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని చెప్పారు . పార్టిషన్ ఫైళ్లు తనిఖీ చేస్తామని , పొరపాట్లుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ల్యాండ్ బ్యాంకుకు ఇచ్చిన భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు . ల్యాండు బ్యాంకుకు ఇచ్చిన భూముల్లో ఆక్రమణలకు గురైతే సర్వే నెంబర్లుతో సహా నివేదికలు అందచేయాలని చెప్పారు . అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై గతంలో ఇచ్చిన నివేదిక ప్రకారం పరిశీలన చేసి నివేదికలు 2లో..

# అరెస్ట్ అప్రజాస్వామికం...!

- న్యాయమైన డిమాండ్ ను పరిష్కారించాలని ధర్నా చేస్తే నిర్బంధిస్తారా...?
- ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్
- 54వ డివిజన్ రోడ్డు వెడల్పు పెంచాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా
- అరెస్ట్ చేసిన పోలీసులు



**ఖమ్మం, ఆగస్టు 29(మనం బ్యూరో) :** 54వ డివిజన్ లో వేస్తున్న 3.75 మీటర్ల రోడ్డును సుమారు 5 మీటర్ల వెడల్పు వరకు పెంచాలని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఇది అప్రజాస్వామికమని ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్ మండిపడ్డారు. టీడీపీ కార్యాలయం సమీపంలో వేస్తున్న ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, రైతు మార్కెట్, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలు ఉంటాయని ఈ నేపథ్యంలో వారు ప్రస్తుతం వేస్తున్న 3.75 మీటర్ల వెడల్పు రోడ్డు సరిపోదని రద్దీకనుగుణంగా 5 మీటర్ల వెడల్పు గల రోడ్డును ఖచ్చితంగా వేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సీటీసీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మువ్వా విజయబాబు మాట్లాడుతూ కనీసం కార్పొరేషన్ కమిషనర్ కి ఇతర అధికారులకు గానీ వినతి పత్రం ఇచ్చే అవకాశం కూడా ఇవ్వకుండా పోలీసులు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు మొండి వైఖరి నాశించాలని నినాదాలు చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వచ్చాక ఖమ్మం నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కారించుకుంటామని తెలిపారు. అరెస్ట్ అయిన నేతలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, సర్పంచ్ గోనె భుజంగ రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ధర్నా చేసిన వారిలో మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,కార్పొరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, లాకావాత్ సైదులు, మిక్కిలినేని నరేందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొంగర జ్యోతిర్మయి, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బానీ,జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, ఐ ఎన్ టీ యూ సీ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరాల నరేష్ మోహన్ నాయుడు, నల్లమల సత్యం బాబు, సయ్యద్ గౌస్, ముజహిద్, అబ్దుల్ అహద్,వీరయ్య గౌడ్, రంజాన్, విప్లవ్ కుమార్, సంపెట శ్రీను, కె. చంద్రశేఖర్, రవి ఉన్నారు.

# 45 ఏళ్లుగా కాంగ్రెస్ లో మాదిగలకు అన్యాయం

- రాష్ట్రంలో మాదిగలకు 15 సీట్లు కేటాయించాలి
- తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక కన్వీనర్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్




**ఖమ్మం , ఆగస్టు 29(మనం న్యూస్):** 45 ఏళ్లుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో మాదిగలకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక కన్వీనర్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో మాదిగలు 12 శాతం, ఖమ్మం జిల్లాలో దళితుల్లో 75 శాతం మంది ఉన్నారన్నారు. అయిననూ 25 శాతం ఉన్న మాలలకు సత్తుపల్లి, జిల్లాలో వెయ్యి ఓట్లు కూడా లేని మాల దాసరి వారికి మధిర సీటును కేటాయించడం వల్ల జిల్లాలో మాదిగలకు అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో మాదిగలు గెలుపోటములను ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్నారన్నారు. అయినా గత 45 ఏళ్లుగా మాదిగలకు జిల్లాలో సీటు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా జనాభా దామాషా ప్రకారం రెండు సీట్లను మాదిగలకు కేటాయించాలన్నారు. మధిరలో మాదిగలు 50 వేలు, సత్తుపల్లి లో 45 వేల మంది ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మాదిగలు అత్యధిక శాతం ఉన్న నియోజకవర్గం మధిర అని తెలిపారు. అటువంటి చోట మాదిగ సామాజిక వర్గానికి సీటు కేటాయించకపోవడం మాదిగల ఆత్మగౌరవాన్నీ కించపరిచినట్లుగా ఉందన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో పొందుపరిచి నట్లుగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 15 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోరాట వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను

(మొదటి పేజీ తరువాయి)

అందచేయాలని పేర్కొన్నారు . కోర్టు కేసులకు జాప్యం చేయక సకాలంలో కౌంటరు దాఖలు చేయాలని చెప్పారు . కళ్యాణలక్ష్మి , షాదిముబారక్ పథకాలకు వచ్చిన లబ్దిదారుల విచారణ ప్రక్రియ పూర్తి చేసి ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులకు సిఫారసు చేయాలని చెప్పారు . మీ సేవా కేంద్రాల ద్వారా ధృవీకరణ పత్రాలు జారీకి వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ రెండు రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు . నూతన రేషన్కార్డులు మంజూరుకు వచ్చిన దరఖాస్తులు విచారణ నిర్వహించి తహసిల్దార్లు జిల్లా పౌర సరఫరాల అధికారి లాగిన్కు సిఫారసు చేయాలని చెప్పారు . రెండు పడక గదుల ఇళ్లు కేటాయింపు , ప్రగతిలో ఉన్న వాటి వివరాలపై మండలవారిగా నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు . జిఓ నెం . 76 కు వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పెండింగ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో మొత్తం విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు . సీతమ్మసాగర్ , పులుసుబొంత ప్రాజెక్టులకు అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు . జిఓ నెం .58 , 59 , సోషల్ వెల్ఫేర్ హౌస్ సైట్ పట్టాలు వేగవంతం చేయాలని చెప్పారు . ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ , అదనపు కలెక్టర్ రాంబాబు , డిఆర్డీఓ రవీంద్రనాధ్ , ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి , ఆర్డీఓలు శిరీష , మంగీలాల్ , ఎస్టిసి కాశయ్య , అన్ని మండలాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు .

# బిఆర్ఎస్‌కు తుమ్మల గుడ్‌బై..?

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో ఉన్న తుమ్మలకు ఈ ఏడాది పోటీ చేసే అవకాశం లేకుండా బిఆర్ఎస్ చేసినట్లు ఆయన వర్గీయులు కోపంతో ఉన్నారు. జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న తుమ్మలను దారుణంగా అవమానించారని ఫీలవుతున్నారు. అందుకే టికెట్ల కేటాయింపు అనంతరం హైదరాబాద్ నుండి వచ్చిన తుమ్మలకు జిల్లాలో భారీ స్వాగతం పలికారు. ముఖ్యంగా ఆయన సామాజిక వర్గం బిఆర్ఎస్‌పై కత్తులు నూరుతోంది. తుమ్మలను కాంగ్రెస్‌లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్‌పై కక్ష తీర్చుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే తుమ్మలపై ఒత్తిడి తెస్తోంది. ఆయన సామాజిక వర్గంతో పాటు పలు వర్గాల్లో ఉన్న అభిమానులు కూడా పోటీలో ఉండాల్సిందేనని, అదే కాంగ్రెస్ నుండి ఉన్నట్లయితే గెలుపుతో పాటు బిఆర్ఎస్‌పై కక్ష తీర్చుకునే అవకాశం ఉంటుందని తుమ్మలతో పావులు కదుపుతున్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని పలువురు నాయకులు దమ్మపేట మండలం గండుగులపల్లిలో సమావేశమయ్యారు. బిఆర్ఎస్‌కు రాజీనామా అనంతరం తన రాజ కీయ భవిష్యత్తును ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్‌లోకి వెళ్తే...**

తుమ్మల కాంగ్రెస్‌లోకి వెళ్తే ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీకీ లాభం చేకూరే అవకాశాలు ఉన్నాయి. పాలేరు నుండి అశ్వారావుపేట వరకు తల్లాడ నుండి కరకగూడెం వరకు, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు తుమ్మలకు అభిమానులు, అనుచరులు ఉన్నారు. వీరంతా ఐక్యంగా తుమ్మల కోసం పని చేసే అవకాశముంది. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరికతో జోష్‌లో ఉన్న కాంగ్రెస్‌కు తుమ్మల హస్తం అందిస్తే మరింత పెరిగే అవకాశముంది. తద్వారా రాజకీయాల్లో మళ్లీ తనదైన బ్రాండ్‌ను తుమ్మల నిలుపుకునే ఛాన్స్ ఉంటుంది. ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నేతలు తుమ్మల రాకను స్వాగతించారు. రాహుల్ దూతలు కూడా తుమ్మలతో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సెప్టెంబర్ 6 లోపు క్లారిటీ అవకాశముంది.

# వరద బాధితులకు గృహ వినియోగ వస్తువుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)



పరిధిలో ఒక్క ప్రాణ నష్టం జరగలేదని, పాలేరు నియోజకవర్గంలో దురదృష్టవశాత్తు అతని స్వయంకృతాపరాదం వల్లే ఒక్క ప్రాణం కోల్పోయామన్నారు. వరద ముంపులో చిక్కుకున్న వారికి బొట్ల ద్వారా కాపాడాలని కష్టపడినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ఖమ్మంకు తీసుకొచ్చి నిర్విరామంగా కృషి చేసి అర్ధరాత్రి 3 గంటల వరకు శ్రమించి ప్రతి ఒక్కరినీ కాపాడడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, మంచి భోజనంతో పాటు అన్ని వసతులు కల్పించామన్నారు. మరుసటి రోజు ముంపు ప్రాంతాల్లో మురుగు, చెత్త తొలగించి మున్సిపల్ శాఖ అధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ముంపు బాధిత కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు పంపిణి చేశామని మంత్రి అన్నారు. అనంతరం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మున్నేరు సమస్యను వివరించగా కేసీఅర్ రూ.150 కోట్లు మంజూరు చేశారని ఆయన తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం వేగంగా ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయన్నారు. అతి త్వరలో ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం రూ.777 కోట్లుతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, రూ.30 కోట్లతో పద్మావతి నగర్ రంగనాయకుల గుట్ట, ప్రకాష్ నగర్ ల వద్ద మరో మూడు చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మరో నూతన బ్రిడ్జి నిర్మాణం రూ.180 కోట్లతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పేదల పరిస్థితి వివరించగా తక్షణమే స్పందించి వరద ముంపు బాధితుల కోసం రూ. 1 కోటితో గృహ వినియోగ వస్తువులు అందజేసినందుకు ఐటీసీ కంపెనీ సిఇఓ కులకర్ణి కి మంత్రి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. దీనితో పాటు మున్నేరు ముంపు బాధితులకు రూ. 1.50 కోట్ల నగదు పంపిణీకి ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ముంపు బాధితుల మరింత ఆదుకోవాలనే సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డిని సహకారం కోరగా అడిగిన వెంటనే రూ. కోటి, నా కోడలు అపర్ణ తన తాత కంపెనీ నుండి రూ. 50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లను జిల్లా కలెక్టర్ అకౌంట్ కు నగదును బదలాయించినట్లు, ఆయా నగదును వరద ముంపులో గృహాలు దెబ్బతిన్న వారికి నగదు రూపంలో చెక్కులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మున్నేరు వరదల్లో నష్టపోయిన బాధితులు 2461 మందికి ఐటీసీ సహకారంతో గృహోపకరణాలు అందజేస్తున్నట్లు అన్నారు. విపత్తు లో రెవిన్యూ, పోలీస్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది చక్కగా సహాయక చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఐటీసీ పరిపాలన అధికారి చెంగల రావు, కార్పొరేటర్ లు కమర్తపు మురళి, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, కన్నం వైష్ణవి ప్రసన్న, తోట గోవిందమ్మ రామారావు, దండా జ్యోతి రెడ్డి, నాయకులు ఆర్జేసి కృష్ణ, పగడాల నాగరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ గురు వరల్డ్ రికార్డ్ అందుకున్న శ్రీ నృసింహా సేవా వాహిని

**భద్రాచలం, ఆగస్టు 29( మనం న్యూస్):** శ్రీ అహోబిలం మఠం వేదికగా విశ్వ గురు వరల్డ్ రికార్డ్ అందుకున్న శ్రీనృసింహ సేవా వాహిని ఉభయ తెలుగు రాష్ట్రాలలో అత్యంత శక్తివంతమైన సేవా సంస్థగా పేరు గాంచినది. ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేస్తూ, పేదింట పెద్దకొడుకుగా ఉన్నది.ఈ సంస్థ



గ్రామాలలో పర్యటన చేస్తున్న సందర్భంలో రైతులు పడుతున్న బాధలను కళ్ళారా చూసింది. శ్రీ నృసింహ సేవా వాహిని రోజురోజుకు రైతులకు ఆదరణ తగ్గుతున్నదని, ఎంతోమంది రైతులు పట్టణాలకు వలస కూలీలుగా వెళుతున్నారని, దానికి కారణం సమాజంలో వారికి సరైన గుర్తింపు లేదని,కనీసం కష్టనష్టాలలో వారిని ఓదార్చే వారు కూడా లేరని గిట్టుబాటు ధరలు లేక ప్రాణాలు సైతం తీసుకుంటున్నా, రక్షణ లేదని ఎంతోమంది రైతన్నలు శ్రీ నృసింహ సేవా వాహిని ముందు వారి గోడును వెళ్ళ బోసుకున్నారు. రైతు లేకపోతే మనుగడ ఉండదని ఈ సృష్టిలో ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే అన్నదాత రైతన్న మాత్రమేనని తలచి. రైతుల్లో ఉత్సాహాన్ని నింపడానికి పూనుకున్నారు డా. కృష్ణ చైతన్య స్వామి.2017 లో శ్రీనృసింహసేవా వాహిని ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపి రైతులను దీవించారు.నాటినుండి ప్రతి సంవత్సరం ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపిస్తూ రైతుల్లో ఉత్సాహాన్ని నింపుతూ వస్తున్నారు మన కృష్ణ చైతన్య స్వామి . అందులో భాగంగానే గత సంవత్సరం ఉభయ తెలుగు రాష్ట్రాలలో 108 గ్రామాలలో 1008 మంది రైతులతో ఒకేసారి ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపించినందుకు గాను విశ్వ గురు వరల్ రికార్డ్ అందుకున్నది నృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రైతుని ఆదరించడం రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని,ఆ రైతే లేకపోతే మన మునగడ కష్టమని కష్టాలలో ఉన్న రైతుకి మన వంతు సహకారం అందించడమే నిజమైన మానవత్వమని, రైతులకు సేవ చేసుకోవడం నిజంగా మా సంస్థ చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఈ విశ్వగురు వరల్ రికార్డుని రైతన్నలకే అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్ రికారడ్స్ స్థాపకులు సత్యావోలు రాంబాబునవభారత్ కల్చరల్ మెంబర్ శ్రీనివాస్, నృసింహ సేవ వాహిని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,వేద పండితులు శ్రీనివాస శర్మ,పవన్ శర్మ, నవీన్ గార్లు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తేజవత్ వీరు కుటుంబానికి డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి ఆర్థిక సాయం

**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని తీర్థాల గ్రామంలో మంగళవారం తేజవత్ వీరు, పద్మ దంపతుల జైష్ట పుత్రిక స్ఫూర్తి(15) అకాల మరణం చెందడంతో వారి



కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, అండగా ఉంటానని తన వంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తీర్థాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ వెంకన్న, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ కిరణ్, భూక్య రాంజీ , సిపిఐ సీనియర్ నాయకులు భూక్య సేవ్య నాయక్, పోటు అభిలాష్ చౌదరి, అల్లంపల్లి కిష్టయ్య సెట్ , తేజవత్ పెంట్య, ధరావత్ శ్రీను, తేజవత్ రంగా, భూక్య శరత్, భూక్య నవీన్, భూక్య నాగు, భూక్య నితిన్, ధర్మసోద్ రవి, జాటోత్ రవి, భూక్య గంగ, తేజవత్ భరత్, మంగు నాయక్, ఏనుగు సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోటి జర్నలిస్టుకు ఆర్థిక సాయం

**కల్లూరు, ఆగస్టు 29 (మనం న్యూస్):** గేదె కొమ్ము తగలడంతో గాయపడిన విలేకరి ఖమ్మం పాటి అప్పారావుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులు వెన్నుదన్నుగా



నిలిచారు. మంగళవారం అప్పారావు ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు తమ వంతు సహాయంగా 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ధర్నాశి బాలరాజు, ప్రధాన కార్యదర్శి కోట పుల్లయ్య మాట్లాడుతూ అప్పారావు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ఉబ్బన బాబురావు, గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి వేము మోహన్ బాబు, ప్రచార కార్యదర్శి జానపాటి రోజ్ వేణు, రాంప్రసాద్, కార్యవర్గ సభ్యులు సింగిశాల కోటి రత్నం,చెవుల నరేష్, ఆదూరి ప్రభాకర్,జర్పుల సురేష్, సంగెపు రామకృష్ణ, బొల్లం శంకర్, పరిగడుపు బాబురావు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

## జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, ఆగస్టు 29(మనం న్యూస్) :** పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల వ్యవహరిస్తూ అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఖండించారు. పట్టణంలో 54వ డివిజన్లో ఏసీపి కార్యాలయం నుండి మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయం వరకూ 30 అడుగుల సిసి రోడ్డు వేయాల్సి ఉండగా దానిని 12 అడుగులు మాత్రమే వేయడం పట్ల నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగిందని ప్రశ్నిస్తే పోలీస్ లు భయపడుతున్నారని ధర్నా లో పాల్గొన్న కాంగ్రెస్ కార్పొరేటర్లను నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ను, కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష నాయకుల ఇండ్ల వైపు రోడ్లు లేకుండా చేయాలని చూస్తున్నారని దానికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గంగలో కలిసే రోజు దగ్గరలోనే ఉందని ఏ ఆటలాడిన ఈ కొద్దిరోజులేనని హెచ్చరించారు. ఇప్పటికైనా 30 అడుగులు సీసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.

# తహశీల్దార్‌కు టిడిపి నాయకుల వినతి

**దమ్మపేట, ఆగష్టు 29(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని



జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వివిధ అంశాలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించిన దమ్మపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీపాషా తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు నాయుడు వీరాస్వామి నాయుడు సుబ్బారావు పాల్గొని వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కు అందజేయడం జరిగింది



# హరికృష్ణకు ఘననివాళి

**ఖమ్మం, ఆగష్టు 29(మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు'నందమూరి హరికృష్ణ వర్థంతి సందర్భంగా ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్శంగా రామనాధం మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ తరపున శాసన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించాడని, ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ ఏర్పాటులో భాగంగా రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించే సమయంలో హరికృష్ణ తండ్రి తగ్గ తనయుడిగా వారు ప్రయాణించిన చైతన్య రథం వాహన సారథ్య బాధ్యతలు వహించాడని, పార్టీ బలోపేతానికి తన శ్రమ ఎంతో ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, లీగల్ సేల్ రాష్ట్ర కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చుండూరు రాజేశ్వరి, మండల అధ్యక్షులు మార్నీడు పుల్లారావు, తాళ్లూరి అప్పారావు, తెలుగు యువత నున్న నవీన్, కూచిపూడి జై, పృధ్వి, చంద్ర రవికుమార్, నాగండ్ల లక్ష్మణ్, చింత నిప్పు నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# 'పడమటి తండా లో జర్పుల సిందాల్ నాయక్‌కు మద్ది శ్రీనివాసరెడ్డి పరామర్శ

**తిరుమలాయపాలెం, ఆగష్టు 29 (మనం న్యూస్ ):** ఖమ్మం రూరల్ మండలం పడమటి తండాలో, జర్పుల సిందాల్ నాయక్ మాతృమూర్తి దస్లీ(105) ఇటీవల పరమపదించటంతో, వారి కుటుంబ సభ్యులను టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులు భూక్య పూర్ణ, మాలోత్ చంటి, మాలోత్ కుమార్, మాలోత్ దామోదర్, బానోతు రవికుమార్, జర్పుల వీరబాబు, బానోత్ తిరుపతి, నాగేష్, తుమోజు విగ్నేష చారి, బానోత్ రవి, పోటు అభిలాష్ చౌదరి, ఏనుగు సాగర్ రెడ్డి, మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం ఫౌండేషన్ లో అన్నదానం

## ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల

**ఖమ్మం, ఆగష్టు 29(మనం న్యూస్):** సిఎల్పీ నేత మధిర శాసన సభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, నందిని తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మ దినాన్ని పురస్కరించు కొని మంగళవారం అన్నం పౌండేషన్ లో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సూర్య విక్రమాదిత్య భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని దీవించారు. అనంతరం అన్నదానం చేయడం అభినందనీయమని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులును అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ప్రారంభం

## సెప్టెంబర్ 4 వరకు గడువు

**ఖమ్మం, ఆగష్టు 29(మనం న్యూస్) :** డిగ్రీలో చేరడానికి దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్ ప్రక్రియ ఆగస్టు 28వ తేదీన ప్రారంభమైందని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సీటు పొందాలనుకునే విద్యార్థినిలు 400 రూపాయలతో దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సెప్టెంబర్ 4వ తారీఖు వరకు గడువు ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ కోసం కళాశాలకు వచ్చి దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

### మల్లు భట్టి విక్రమార్క కి వినతి పత్రం అందచేత



**మధిర,ఆగస్ట్29(మనం న్యూస్):** మధిర పట్టణంలో మధిర నియోజకవర్గ శాసన సభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు కలిసి తమను సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్ల పారితోషికం 18 వేలకు పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బస్తీ దవఖానలో పని చేయాలని ప్రభుత్వం చెబుతుందని ఒకవైపు పని భారం పెరిగి ధరలు ఆకాశం అంటుతున్న సమయంలో ఈ పరిస్థితిలో ప్రస్తుతం ఇస్తున్న పారితోషకం సరిపోక ఆశా వర్కర్లు ఇబ్బంది పడుతున్నారని కావున ఆశ వర్కర్లకు 18 వేల పారితోషకం ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని భట్టి విక్రమార్కకి తమ గోడు విన్నవించుకున్నారు. వారి సమస్యలు విన్న మల్లు భట్టి విక్రమార్క ఆశా వర్కర్లకు వారి సమస్యలు పరిష్కరించే దిశగా తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (మనం న్యూస్):** మండల పరిధిలోని దమ్మయిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ సర్పంచి ఆలస్యం నాగేశ్వరావు గారితో కలిసి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా జరుగుతున్నాయన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో దాదాపు 50 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైందనీ, సిసి రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని. అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల అంబేద్కర్, టిఆర్ఎస్ యువజన నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల జీతం ఇవ్వాలి

### ఎంఎల్ఏ ఇంటి వద్ద ధర్నా

**దమ్మపేట, ఆగష్టు 29(మనం న్యూస్) :** ఆశా వర్కర్లకు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని పనిబారం తగ్గించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ఇంటి వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో నిత్యం ప్రజల ఆరోగ్య పరిస్థితులపై అనేక సేవలందిస్తున్నప్పటికీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఆశ కార్యకర్తలకు విపరీతమైన పని బారం పెంచి శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్స్ కు పారితోషికాలు రద్దుచేసి కనీస వేతనం 18000 నిర్ణయించాలని పియఫ్,ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అర్హులైన ఆశా కార్యకర్తలను రెండవ ఏయన్ యమ్ లు గా గుర్తించాలని క్వాలిటీ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, రైతు సంఘం నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ మోరంపూడి శ్రీనివాసరావు ఆశా కార్యకర్తలు భారతి నాగమణి సమత రజిని సునీత జయ విజయ తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలపై కలెక్టరేట్‌లో టిడిపి వినతి



**ఖమ్మం, ఆగస్టు 29 (మనం న్యూస్):** టిడిపి ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ వారి కార్యలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పై వైఫల్యాలను ఎత్తిచూపారు. ఇంటి నిర్మాణానికి ఖాళీస్థలం ఉన్న పేదవారికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.5 లక్షల ఇవ్వాలని,కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందేవిధంగా పంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి న్యాయంగాగృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని, నిరుద్యోగ భృతి రూ.3016 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయాలని, రైతుల రుణమాఫీకి లక్ష వడ్డీతో సహా పూర్తిస్థాయిలో అందరికీ చెల్లించాలని, పంట బీమాను ప్రవేశపెట్టి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని , ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకుండా సులభరతం చేయాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న పోడుదార్లకు పోడు భూమి పట్టాలు ఇవ్వాలి,వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలి, దళిత, గిరిజన, మైనార్టీ ,బీసీ బంధులను పారదర్శకంగా అమలు చేసీ అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. గిరిజనులకు మైనార్టీలకు ఇస్తామన్న రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, లీగల్ సేల్ రాష్ట్ర కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చుండూరు రాజేశ్వరి, మండల అధ్యక్షులు మార్నీడు పుల్లారావు, తాళ్లూరి అప్పారావు, తెలుగు యువత నున్న నవీన్, కూచిపూడి జై, పృధ్వి, చంద్ర రవికుమార్, నాగండ్ల లక్ష్మణ్, చింత నిప్పు నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉన్నం రాజశేఖర్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (మనం న్యూస్):** బూత్ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉన్నం రాజశేఖర్ పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలం లోని దమ్మాయిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లను నమోదు చేసే కార్యక్రమం ముమ్మరం చేయాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, హామీలను గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లో గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి పార్టీ మారినప్పుడు నుండి కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నా కార్యకర్తలకు అండగా నిలిచే వారికి పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్, జూలకంటి సాగర్ రెడి, పత్తి నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, ఎంపిటీసీ పాపా నాయక్, మాజీ సర్పంచ్ వెంకన్న వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు ఎన్ రాములు రమణ ఖాదర్ శంకర్ బ్రమయ్య శ్రీను భద్రు హనుమంతు ఉపేందర్ పతన దేవేందర్ మల్సూర్ మల్లయ్య నారాయణ వెంకన్న ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాగేష్ రాజేందర్ మహేష్ ప్రసాద్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి -మరొకరికి చూపుని అందించండి



**మధిర,ఆగస్ట్29(మనం న్యూస్):** మధిర ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య గృహం నందు నిర్వహించి ఆధ్యాత్మిక వ్యక్తిత్వ వికాస కార్యక్రమం లో ప8 అధ్యాత్మిక గురువు, బ్రదర్ ఎమ్. మోషే (ఏలూరు, ఏ. పి) మరియు విశ్రాంత ఎం.పీ.డీ.ఓ., మాధవరపు నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. మరణానంతరం ఒకరి నేత్ర దానంతో, ఇరువురు కార్నియా అంధులకు చూపు ఇవ్వవచ్చునని, మనకు ఉపయోగపడని, మార్కెట్ లో దొరకని కార్నియాలు, మరణానంతరం దానం చేయడం ద్వారా చూపు నొసంగటం దేవుడు మెచ్చే గొప్ప ఆధ్యాత్మిక సేవా కార్యక్రమమని, తద్వారా, దాత కుటుంబానికి మేలు జరుగుతుందని వివరించి, నేత్రదాన సంబంధిత అపోహలు, అనుమానాలు తీర్చే వివరాలున్న కరపత్రాలు, తెలంగాణా నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం తరపున పంపిణీ చేశారు. బ్రదర్ మోషే , మానవ జీవితంలో, ఆధ్యాత్మికత ఆవశ్యకత, తద్వారా కలిగే శారీరక, మానసిక స్వస్థత గురించి సవివర సందేశం యొసంగారు. పి.జి. ఎంట్రన్స్ లో (ఉస్మానియా పరిధి) 66 వ రాంక్ పొందిన, అంబారుపేట కు చెందిన అతి బీద కుటుంబ విద్యార్థిని కోలా పుల్లమ్మ ను, కొండయ్య ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి, నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందచేశారు. మోషే మరియు మాధవరపు నాగేశ్వరావు , ఏ.పి, తెలంగాణల లో అనేక మంది పేద పిల్లలు చదువు కొనుటకు దాతలను చైతన్య పరిచి, చదువు విషయంలో సహాయం చేస్తున్నారని, కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘ సేవకులు స్వామి విక్టర్ పాల్ యోహాను, బాలరాజు, మస్తాన్ వలి, డేవిడ్, హ్యూమన్ రైట్స్ ముదిగొండ కార్యకర్తనాగమణి, మురళి, తదితరు లు పాల్గొన్నారు.

# చెప్పింది చేయడం చేతల్లో చూపెట్టడం ధ్యేయం

**– ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
**– సిఎం కెసిఆర్ నేతృత్వంలో కొత్తగూడెం అభివృద్ధికి కోట్ల నిధులు**
**– కొత్తగూడెం అభివృద్ధిలో వనమా ముద్ర**
**– మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ**





**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 29 (మనంప్రతినిధి) :** చెప్పింది చేయడం చేతల్లో చూపెట్టడం తన ధ్యేయమని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు . మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ, పాత కొత్తగూడెం, గౌతం నగర్, సుతారి బస్తి, గంగ హుస్సేన్ బస్తి, ప్యూన్ బస్తిలలో భారీ ఎత్తున పాద యాత్ర చేసి, సుమారు 5 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా భూమి పూజి చేసి పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
పేదల జీవితాలలో వెలుగులు నింపుతాం, వారి దీవెనలతో ముందుకు పోతామని, కొత్తగూడెం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశల వారిగా నెరవేరుస్తున్నానని, తెలంగాణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. కేసిఆర్ పార్టీ టికెట్ ఇచ్చారని మరలా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని వనవమా ప్రజలను అభ్యర్థించారు. మాయమాటలు చెప్పి డబ్బు సంచులతో దిగుమతి అయ్యేవారికి బుద్ది చెప్పాలని, కొత్తగూడెంలో ఏమి అభివృద్ధి చేసారో, ఎన్నికల్లో నిలబడ్డవారు శ్వేతపత్రం విడుదల చేసి, పోటీ చేయాలని వనమా డిమాండ్ చేశారు.కొత్తగూడెం అభివృద్ధిలో వనమా ముద్ర ఎవరూ చెరపలేనిదని, కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల వాంచ అయిన క్రమబద్దీకరణ పట్టాలను అందించానని, ఇది ఒక చరిత్ర అని వనమా తెలిపారు. కొత్తగూడెం పట్టణ ప్రజలకు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని జలాలను కొత్తగూడెం, రామవరం పట్టణాలకు అందిస్తున్న ఘనత తనదేనని వనమా గుర్తుచేశారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రధానమైన ముర్రేడు బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి, పెనుబల్లి బ్రిడ్జిలను తన హయాంలో కట్టించానని ఎమ్మెల్యే వనమా తెలిపారు.నియోజకవర్గంలో 3 వేల కోట్లతో కొత్తగూడెం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ఉరకలు పెట్టిస్తున్నానని, సొంత స్థలం ఉన్న 3 వేల మందికి పక్కా గృహాలను కట్టిస్తామని, కొత్తగూడెం నియోజకవర్గం నా జన్మ భూమి, పుణ్య భూమి, ఖర్మ భూమి అని వనమా వ్యాఖ్యానించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పాలనలో కొత్తగూడెం, పాలంచ మున్సిపాలిటీలకు ఒకేసారి 215 కోట్లు మంజూరు కావడం ఒక చరిత్రేనని వనమా స్పష్టం చేశారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని, ఏదిఏమైనా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానని వనవమా పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తెలంగాణాకు అన్యాయం చేస్తున్నాయని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నానని, పిరికివాడి వలే పారిపోయేవాడిని కాదని, కచ్చితంగా కొత్తగూడెం నుండి పోటి చేసి భారీ మెజారిటితో గెలుస్తానని వనవమా తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు కేసిఆర్ చేసిన అభివృద్ధి మరువరానిదని, రాష్ట్రం లో 46 లక్షల మంది పేదలకు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రమేనని గర్వంగా ఉందని వనమా తెలిపారు.– ఎమ్మెల్యే వనమాకు అపూర్వ స్వాగతంకొత్తగూడెం పట్టణంలో పర్యటించి 5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి విచ్చేసిన ఎమ్మెల్యే వనమా కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు, పూలతో ముంచెత్తారు, డప్పు వాయిద్యాలతో, భాణా సంచా కాలుస్తూ ప్రదర్శనతో, ద్విచక్ర వాహానాల భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమములో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఎ. రజాక్, కౌన్సిలర్లు విజయ్, పరమేష్ యాదవ్, సుజాత, కోలాపురి ధర్మరాజు, పల్లపు లక్ష్మన్ అంబుల వేణు, బండి నరసింహ, వేముల ప్రస్సాద్, కో–ఆప్సన్ సభ్యులు దూడల బుచ్చయ్య, జక్కుల సుందర్, బిఆర్ఎస్ నాయకులు మసూద్, సుందర్ రాజు, మాదా శ్రీరాములు, కూరపాటి సుధాకర్, 22వ వార్డు యాకుబ్, మండల అద్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మున్నా, ఈశ్వర్, బుడ్డి, ఇక్బాల్, భవాని, పిల్లి కుమార్, విజయ్, నాగరాజు, మునీల, కర్రి అపర్ణ, చల్లా భాస్కర్, నాగేందర్, జానీ, కాళీ, సాంబా రెడ్డి, అరుణ్, హమీద్, గౌస్, మజీద్, కొయ్యడ శ్రీను, రాజేందర్, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## తినుబండరాలలో జెర్రీ

**సారపాక షాపుల్ని పట్టించుకోని ఫుడ్ అధికారులు.**

**బూర్గంపహాడ్, ఆగష్టు 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సారపాక గ్రామం లో ఒక స్వీట్ హౌస్ లో జెర్రీ కలకలం రేపింది. పిల్లల కొరకు కర్రీ పప్ తీసుకొని పిల్లలకు తినిపిస్తే అది తిన్న పిల్లవాడు ాంతులతో స్పృహ కోల్పోయిన పరిస్థితి నెలకొంది. తినుబండారంలో జెర్రీ ఉండటం చూసిన బాధితుడు వెంటనే స్వీట్ హౌస్ యజమానిని ప్రశ్నించగా చిన్న పొరపాటు జరిగిందినన్ను క్షమించండి ఇంకోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటామని సమాధానమిచ్చాడని బాధితుడు తెలిపారు. ఎంతో నమ్మకంతో చూడకుండా ఇటువంటి తినుబండారాలను కొని తీసుకెళ్లి ఇంట్లో పిల్లలకు తినిపిస్తూ ఉంటే ఇటువంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారు స్వీట్ హౌస్ యజమానులు. జరగరానిదేమన్నా జరిగి ఉంటే పరిస్థితి ఏమిటని బాధితుడు వాపోయాడు. ఇంత జరుగుతున్న సారపాక లోని షాపుల్ని హోటల్స్ కిరాణా షాపులు ఫుడ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అందుకోసమే వాళ్ళ ఆటలు సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని షాపులలో ఎక్స్‌పైరీ డేట్ అయిపోయినా సరుకులు ఉండటం గమనార్హం.

**గల్లీ గల్లీకి స్వీట్ షాప్స్ కిరాణా షాప్స్, హోటల్స్**

సారపాక మొదలుకొని గాంధీనగర్ రాజీవ్ నగర్ తాళ్లగుమ్మూరు భాస్కర్ నగర్ శ్రీరాంపురం పాతసారపాక ఎక్కడ చూసినా కిరాణా కోట్లు హోటల్స్ కి పర్మిషన్లు ఉన్నాయా లేవా అనేది ఎవరికీ తెలియదు? ఒక్కసారి కూడా అధికారులు వచ్చి తనిఖీ చేసిన దాఖలాలు లేవు అని కొందరు ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనా అధికారులు చొరవ తీసుకొని స్వీట్ షాప్స్ కిరాణా షాపులు హోటల్స్ పై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించేందుకు సదస్సులు

**దేశవ్యాప్తంగా 7 లక్షల గ్రామాలలో ఇంటర్నెట్ సేవ అందిచడమే ట్రాయ్ లక్ష్యం**





**చర్ల, ఆగస్టు 29 (మనం న్యూస్) :** చర్ల మండలం గౌతమి డిగ్రీ కళాశాలలో భారత టెలికాం ప్రాధికార సంస్థ ట్రాయ్ కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ 1997 సంవత్సరంలో టెలికాం వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యులేటరీ అధారిటీ ఆఫ్ ఇండియా యాక్ట్ తీసుకొచ్చారని, టెలికాం రంగంలో ప్రపంచంలోనే భారతదేశం రెండవ స్థానంలో ఉందని, వినియోగదారులు ఉత్తమమైన సేవలు అందుకునేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ నెంబర్ 2006 నుంచి పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పించినట్లు, 2025 నాటికి దేశవ్యాప్తంగా 7 లక్షల గ్రామాలలో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఐడియా, రిలయన్స్, జియో ఆధారిత సంస్థలు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులకు ఏ విధమైన లోపాలు వచ్చినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి, అనవసరమైన వ్యాపార ప్రకటనలకు సంబంధించిన కాల్స్ గాని, ఎస్ఎంఎస్ నియంత్రించే అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కాగ్ సభ్యులు ఆర్ ప్రభాకర రావు, ముఖ్య అతిథిగా కారం కృష్ణమోహన్, కళాశాల కరస్పాండెంట్ సి హెచ్ కృష్ణకుమారి, సతీష్ కుమార్, కారం సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ఏ కొండలరావు, భద్రాద్రి కళాశాల ప్రిన్సిపల్ జీ అశోక్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యల గురించి తెలుసుకొని, వాటిని ఎలా ఎదుర్కోవాలో ట్రాయ్ సభ్యుడు ప్రభాకర రావు అందరికీ అర్థమయ్యేలాగా వివరించారు.

## వంద రూపాయల నాణ్యంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రించడం గర్వనీయం

**చౌదరి వెల్ఫేర్ సంఘం హర్షం**



**దమ్మపేట, ఆగష్టు 29(మనంన్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ బొమ్మను వంద రూపాయల నాణ్యంపై ముద్రించిన సందర్భంగా దమ్మపేట మండల చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని శ్రీరామ వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నందమూరి తారక రామారావుని గుర్తించి రాష్ట్రపతి ద్రౌపతి మురుమన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బొమ్మను ముద్రించినందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ మచ్చలేని నాయకుడిగా గుర్తించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొనానరు. ఈ కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, కొంకా శ్రీనివాసరావు, పారుపల్లి వీరభద్రం, పెనికిలపాటి కృష్ణయ్య, బొల్ల మోహన్ రావు, అల్లాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాట యోధుడు సిద్ధి వెంకటేశ్వర్లు

## పార్టీకి, ప్రజలకు సిద్ధి అందించిన సేవలు చిరస్మరసయం : నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శం
## సిద్ధి విగ్రహ ఆవిష్కరణ సభలో సిపిఐ నేతలు కూనంనేని సాంబశివరావు , చాడ వెంకటరెడ్డి





**పాల్వంచ ఆగస్టు 29 (మనం న్యూస్):** స్వార్థప్రయోజనాల కోసం జెండాలు, ఎజెండాలు మారుస్తూ రాజకీయాలను మలినం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాకా ఒకే జెండాతో మమేకమైన నికార్సయిన కమ్యూనిస్టు, అలుపెరగని పోరాట యోధుడి సిద్ధి వెంకటేశ్వర్లు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం సిపిఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు విగ్రహావిష్కరణ సభ పాల్వంచ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపం లోని పాత ఆర్డిఓ కార్యాలయంలో రోడ్లో ఏర్పాటు చేసిన సిద్ధి విగ్రహాన్ని ఆవిష్కరించి అరుణ పత్రాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా ఉధ్యమాలను తారాస్థాయికి చేర్చి పార్టీ బలోపేతానికి బాటలు వేసిన బలమైన ప్రజానాయకుడు సిద్ధి అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థిసంఘం మొదలు యువజన, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నేతగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్రసహాయ కార్యదర్శిగా అనేక పదువులను చేపట్టి ఆ పదవులకే వన్నెతెచ్చిన అరుదైన నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జనసేవాదళ్ బాధ్యునిగా వేలాది మంది ఎర్ర సైనికులను తయారు చేసి ప్రజాఉద్యమాలకు ఊపిరి పోసిన చరిత్ర సిద్ధిది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బలమైన భూ పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారని చెప్పారు. మహబూబ్ నగర్, హన్మకొండ, కరీంనగర్ ప్రాంతాల్లో పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఎంతటి సమస్య ఎదురైనా నేర్పుగా దానిని పరిష్కరించ గల సత్తా ఉన్న నేతని, ఆయన సమయ స్ఫూర్తితో ఇతర పార్టీ నేతలను సైతం ఆకట్టుకునేవారని చెప్పారు. పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా అనేక ప్రాంతాలలో శ్రమజీవుల సంఘాలను ఏర్పాటు చేసి తద్వారా పార్టీ బలోపేతానికి పాటుపడ్డారని, ఎలాంటి బెదిరింపులకు, ఆర్థిక ప్రలోబాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ముందుకు సాగారని చెప్పారు. ఒకానొక దశలో పార్టీ పరిస్థితులు భిన్నంగా మారినప్పుడు అంకిత భావంతో పార్టీని నిలబెట్టేందుకు కృషి చేశాడు అన్నారు, ఈ ఉమ్మడి జిల్లాలో ఆయన పిలుపుతో 'ఎందరో పార్టీలోనికి వచ్చి నేటికీ కొనసాగుతున్నారని చెప్పారు. దేశంలో కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించి వ్యాపారులను చైతన్య చేశారని, కానీ ఆ రోజుల్లో కొందరు దీనిని పెడచెవిన పెట్టారని, కానీ నేటి పరిస్థితులను చూసి వ్యాపారులు కమ్యూనిస్టుల మాటలు మననం చేసుకుంటూ కమ్యూనిస్టుల ఆవసరాన్ని గుర్తిస్తున్నారని చెప్పారు. నేడు దేశంలో పరిస్థితులు మారిపోయాయని, శాస్త్రీయతకు మతం రంగుపులువుతూ శాటిలైట్ వ్యవహారాన్ని దారిమళ్లిస్తూ సైన్సును అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టులకు మంచిరోజులు రాబోతున్నాయని, మంచికోసం పాటుపడే మనం రాబోయే ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సత్తా చాటుదామని, దేశాన్ని, రాష్ట్రాన్ని పీడించుకు తింటున్న శక్తులను ఓడించి ఎర్ర జెండా సత్తాను చాటిన నాడే సిద్ధికి నిజమైన నివాళి అర్పించిట్లు అవుతుందని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు మహ్మద్ మౌలాన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, దండి సురేష్, వామపక్ష వాది డా. సూర్యదేవర రామ్మోహన్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి, కే సారయ్య, వై శ్రీనివాసరెడ్డి, దేవరకొండ శంకర్, చంద్రగిరి శ్రీనివాసరావు, ఎస్ సలీం, వై భాస్కర్ రావు, ఆకోజ్ సునీల్ కుమార్, జిల్లా సమితి సభ్యులు డి శేషయ్య, డి వీరస్వామి, పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి మురళీ, సుధాకర్, జి నాగరాజు, వి పద్మజ, జి నగేష్, కొమరి హనుమంతరావు, జక్కుల రాములు, గుగులోత్ రామ్ చందర్, బల్లా సాయికుమార్, జి రామకృష్ణ, కందుల భాస్కర్, డిటి లక్ష్మిపతి, కొండల్రావు, సోందే కుటుంబ రావు, ఆర్ లక్ష్మి నారాయణ, పేరాల శ్రీనివాస్, కె రత్నకుమారి, సర్వర్, వీసంశెట్టి విశ్వేశ్వ రావు, శనిగరపు శ్రీను, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, కోరె కృష్ణ, ఎండి పాషా, దారావత్ గోపి, కాసర్ల రామారావు, జకరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, దొడ్డ రవి, టిడిపి నాయకులు కనగాల అనంతరాములు, కాపా కృష్ణమోహన్, కాంగ్రెస్ నాయకులు, న్యూడెమోక్రసీ నాయకులు నిమ్మల రాంబాబు, బిఆర్ఎస్ పార్టీల జిల్లా నాయకులు మైపతి రామలింగం, వర్తక సంంఘం కన్వీనర్ చలవేది ప్రకాష్, కుటుంబ సభ్యులు సిద్ధి సరళ కుమారి, సిద్ధి భరత్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం: టిడిపి

**బూర్గంపహాడ్, ఆగస్టు 29 (మనంన్యూస్):** టిడిపి పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ తాత మాధవి లత ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఎన్నికల ప్రచారం లోకి వెళ్లాలని బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ కివినతి పత్రం టిడిపి నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా మధు ,పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు కూచిపూడి బాబు, రాష్ట్ర మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి సీతమ్మ ,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి బచ్చల భారతి, పార్లమెంట్ అధికార ప్రతినిధి మేదరమెట్ల శ్రీనివాసరావు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు, మణుగూరు మండల సీనియర్ నాయకులు పసునూరికృష్ణ ,చావారామారావు ,మణుగూరు మండలం మహిళా నాయకురాలు చావా శ్రీదేవి, పురిటి విజయలక్ష్మి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాది మృతికి సంతాపంగా విధులకు గైర్హాజరు

## – బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29 (మనంప్రతినిధి):** మంగళవారం ఉదయం 5.00 గంటలకు దీర్ఘకాలిక అనారోగ్యంతో మృతి చెందిన కొత్తగూడెం న్యాయవాది అనుమకొండ శశిధర్ మృతికి సంతాపంగా ఒక్క రోజు విధులకు గైర్హాజరు కావాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన లైబ్రరీ హాలులో మంగళవారం నాడు జరిగిన సంతాప సభలో శశిధర్ మృతికి సంతాపం సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. శశిధర్ కు సంతాపం ప్రకటిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, లైబ్రరీ కార్యదర్శి యాసా యుగంధర్, తోట మల్లేశ్వర్ రావు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, పాక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.నాగిరెడ్డి, మానిటరింగ్ కమిటీ సభ్యులు జి.వి.కె. మనోహర్ రావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జి.వి.హరి ప్రసాద్, వి. రాజేశ్వర్ రావు, జి.కె. అన్నపూర్ణ, బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు కె. పుల్లయ్య, ఎస్.వి. రామారావు, సింగు ఉపేందర్, అరికాల రవి కుమార్, ఉప్పు అరుణ్, బండ్ల రాజశేఖర్, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శశిధర్ మృత దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి, శశిధర్ కుటుంబాన్ని పరామర్శించారు.



# తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**మధిర,ఆగస్ట్29(మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ బి. జయదాస్ మాట్లాడుతూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని గురించి చాటి చెప్పినారు . తెలుగు అధ్యాపకురాలు లల్ మాట్లాడుకూ తెలుగు భాషా ఇంత గొప్పుగా ఆచరలోనికి రావటానికి గొడిగు రామమూర్తి కారణం అన్నారు. అంతే కాకుండా తెలుగును ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ 'గా కొనియాడిన్నారు. ఈ కార్యక్రమంలో , ఎస్ఎస్ఎస్ – పిఓబి లౌ రియ్య . కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మీసేవ నిర్వాహకుల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 29 (మనం న్యూస్ ):** మీసేవ నిర్వాహకుల సమస్యలు పై తిరుమలాయపాలెం తాసిల్దార్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మీసేవ నిర్వాహకులు తమ సమస్యల పరిష్కారణ సాధనకై పై అధికారులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నామని, అందులో భాగంగా తిరుమలాయపాలెం తశిల్దార్ కి వినతి పత్రం అందచేశామన్నారు. 2017 నాటికి మీసేవ ట్రాన్జక్షన్స్ 10 కోట్లు కన్స్ట్రక్షన్స్ దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు. ఒకప్పుడు మీసేవ నిర్వాహకన కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని, నేడు ఒకరు బతకడం కూడా ఘనంగా మారిందని వారు అన్నారు. 2010 లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని, కమిషన్లు పెంచాలని, ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని, ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు మరియు ప్రతి సంవత్సరం చెల్లించే ఎంఎస్సి ఫీజులు రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు. వాటితోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందని వారు అన్నారు. సమస్యల పరిష్కారం కొరకై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తశిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహ కులు షేక్ మొయినుద్దీన్, రమనబోయిన నాగరాజు, వేములపల్లి అశోక్, మద్దినేని ఉపేందర్,ఇః వెంకట రాజేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలి

## కాంగ్రెస్‌తోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

### –సత్తుపల్లి మండల, పట్టణ, బూత్ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి సంభాని



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 29 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పూర్తిస్థాయిలో ఇప్పటినుంచే గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. సత్తుపల్లి పట్టణంలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు మండల నాయకులు ఏర్పాటు చేసిన మండల బూత్ ఏజెంట్ల మరియు ఎన్రోలర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి బూత్ ఏజెంట్ల పాత్ర కీలకమని, ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ఓటర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చీకటి స్నేహం పై ప్రజా ఛార్జ్ షీట్ విడుదల చేశారు. అలాగే గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, దళిత – గిరిజన డిక్లరేషన్, మహిళలకు, నిరుద్యోగుల కోసం అమలుచేయు పథకాలను అలాగే బిఆర్ఎస్ , బీజేపీ చీకటి ఒప్పందం, వైఫల్యాలను, మోసపూరిత హామీలను, దుష్ప్రచారాలను తిప్పిగొట్టి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అధికారంలోకి వస్తే ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ల పెంచుతామని, ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని తెలిపారు. అంబేద్కర్ అభయహస్తం క్రింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ 12లక్షల ఆర్థికసాయం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వస్తున్న డిక్లరేషన్లతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని అన్నారు. నాడు గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీని నేడు గ్రామాల్లో ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారు అంటే కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు అవి అందించిన లాభాలే అందుకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇండ్లు, భూములు, రేషన్ కార్డులు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందిస్తే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో ఆంక్షలతో తాత్కాలికంగా సంక్షేమ పథకాలు సృష్టించి వారికి అందజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వార్ హుస్సేన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, రాయల కోటేశ్వరావు, ఏరా అబ్బులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కనపర్తి కుమారి, కృష్ణ కుమారి, దొంతు సరోజిని, మండల ఇంఛార్జి తుమ్మూరు లక్ష్మారెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 29 ( మనం న్యూస్ )** :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కార్మిక శాఖా మంత్రి చామకూర మల్లారెడ్డి భవన నిర్మాణ కార్మికులకు చెప్పిన మాటలు అమలు చేయాలని బి సి డబ్ల్యూ యూ – సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లి పుల్లారావు డిమాండ్ చేశారు. మంగళవారం సత్తుపల్లి లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొన్న పిల్లి మాట్లాడుతూ కార్మికుల సహజ,ఏక్సిడెంట్ మరణాలకు ఇచ్చే సహాయాలను పెంచుతామని మాయ మాటలు చెప్పి భవన నిర్మాణ కార్మికులను మోసం చేసిన మల్లారెడ్డి కు రానున్న ఎన్నికలలో కార్మికవర్గం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం పాల్గొన్న జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టంలో పేరులు నమోదు చేసుకునే దానికి,రెన్యువల్,క్లైమ్ లకు ఆన్లైన్ చేసుకునే దానికి మీసేవ లో తంబ్ వేసే విధానం తీసుకొచ్చారని దీంతో ఎక్కువ మంది కార్మికుల చేతులలో వేళ్ళలో గీతలు అరిగి పోయి తంబ్ పడక ఆన్లైన్ పని చేయక అవస్థలు పడుతున్నారని ఆ విధానం రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని, బిసి బందు కు అక్రమంగా తరలించిన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం నిధిని తిరిగి బోర్డ్ కు జమ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 5 న జరిగే చలో లేబర్ కమిషనర్ కార్యాలయం,హైదరాబాద్ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు చేసే పోరాటాలకు సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం చలో హైదరాబాద్ గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించి కార్మిక శాఖా కార్యాలయం ఎదుట గోడ ప్రతులు అంటించారు. ఈ కార్యక్రమంలో:– వేల్పుల ఆనందరావు, భద్రమ్మ, చీపు వెంకటేశ్వరరావు, ఆదిరెడ్డి, శ్రీనివాస్, నాగలక్ష్మి, లక్ష్మణ్, మహేష్,రాధ తపాల్గొన్నారు.

# వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు

## ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి : ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**నేలకొండపల్లి, ఆగష్టు 29(మనం న్యూస్) :** వ్యహారిక భాషా పితామహుడు,ఆధునిక తెలుగు భాషకు అవిరళ కృషిచేసిన గిడుగు వేంకట రామ మూర్తి చిరస్మరణీయుడని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి అన్నారు. గిడుగు జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి మంగళవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..... వ్యహారిక భాష కోసం మరియు సవర భాషాభివృద్ధికి జీవితకాలం కృషి చేశారని కొనియాడారు. తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ, విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరూ మాతృభాష పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, తెలుగు విభాగాధిపతి కోటమ్మ, వైస్ ప్రిన్సిపల్ ఎన్ . మాధవరావు, అధ్యాపకులు జానకి రామారావు. సి.హెచ్ .శ్రీనివాస్, డాక్టర్ బి.నాగేశ్వరరావు, మాధవి, కవిత, అనిత,డాక్టర్. ఆర్. వెంకట్రాజం వాణీ, కోటేశ్వరరావు,అప్పారావు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 16వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 29 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా సీఎం కేసిఆర్ సండ్ర వెంకట వీరయ్య ని ప్రకటించడంతో సండ్ర గెలుపును కాంక్షిస్తూ సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్, సత్తుపల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు రఫీ, అంకం రాజు, మట్ట ప్రసాద్, తెల్లగారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిరవేర్చాలి

## టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ



**ఇల్లందు, ఆగష్టు 29 (మనం న్యూస్):** ప్రభుత్వ హామీలు అమలు చేయడంలో వైఫల్యాలను నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయంలో టిడిపి ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆద్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రుపాయల పంట రుణమాఫీ సకాలంలో చెయకపోవటం వలన వడ్డీ పెరిగి రైతులకు మోయలేని బారం అయిందని ,వెంటనే వడ్డీతో లక్షరుపాయలు మాఫీ చెయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి 3016 వెంటనే ఇవ్వాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చెయాలని, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ చేయాలని, దళిత, గిరిజన, మైనారటీ, బిసి బందులు ఇవ్వాలని ఖాళీ స్థలం ఉన్న పెద్దవారికి ఇంటి నిర్మాణం కోరకు 5 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, కారు నర్సయ్య, దేశవత్ శ్రీహరి, కంది రవి,శిల్ప వెంకటేశ్వర్లు,పట్టణ కమిటీ నాయకులు గోరెంట్ల రామయ్య, మామిడాల భాస్కరావు,జానీ, శ్యామ్ మాస్టర్ట్ తదితరులు పాల్గొన్నారు...

# ఆశా వర్కర్లకు 18 వేలు వేతనం ఇవ్వాలి

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా

**ఇల్లందు, ఆగస్టు 29 (మనం న్యూస్):** ఇల్లందు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంగం సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరు కృష్ణ. మాట్లాడుతూపెరుగుతున్నధరలకుఅనుగుణంగా ఆశా వర్కర్లకు పారితోషికాలను కలిపి 18వేలు ఫిక్సెడ్ వేతనం పెంచి ఇవ్వాలని,పారితోషికం లేని అదనపు పనులు ఆశా లతో చేయించ వద్దని, టీ బీ,లెప్రసి,కంటివెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి, ఆశా ల పనిభారాన్ని తగ్గించి, జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని,2021 జూలై నుండి డిసెంబర్ వరకు పీ ఆర్ సీ ఎరీయర్స్ వెంటనే చెల్లించాలి ,కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలేవెన్స్ నెలకు రూ వెయ్యి చొప్పున 16నెలల బకాయి డబ్బులువెంటనేచెల్లించాలి,32రకాల రిజిష్టర్ లను ప్రభుత్వ సరఫరా చేయాలని,ఆశా లకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఇల్లందు. ఈ కార్యక్రమం లో సిఐటియు ఆశా యూనియన్ కార్యకర్తలు ఉమాదేవి ,హైమావతి, నజ్మా, రేణుకా, రత్నకుమారి, సునిత, కరుణ, అరుణ, లత, విమల, లక్ష్మీ, సుగుణ, సుజాత, రమా, కళావతి, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, వెంకటరమణ, పుష్పవతి, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మనంప్రతినిధి):** కలెక్టరేట్ ఎదుట జిల్లా విద్యాశాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆందోళన కు దిగారు. సమగ్ర శిక్షాలో గత 15 ఏండ్లుగా పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది ముట్టడించింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్స్, మేస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కేజీబీవి మరియు యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పీఈటి, ఎఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్, వంటమనుషులు, వాచ్మెన్లు, అటెండర్లు మరియు కేజీబీవీ టైప్-4 (మోడల్ స్కూల్ హాస్టల్) లలో కేర్ టేకర్, ఎఎన్ ఎం, వంట మనుషులు, నైట్ వాచ్ విమెన్ లు పనిచేస్తున్నారు. డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎమ్ఎ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్ గా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం (మినిమమ్) టైమ్ స్కేల్ను అమలుచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ



ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనకారుల డిమాండ్స్ ఇలా ఉన్నాయి..సమగ్ర శిక్షా, కెజిబివి యుఆర్ఎస్ ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి, సుప్రీకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికి మినిమమ్ టైమ్ స్కేలును (కనీస వేతనం) అమలు చేయాలి, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి, గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలి,నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలి (హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలి, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వేయిటేజ్ కల్పించాలి, మరణించిన..గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, భవిష్య నిధి (పీఎఫ్) సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముంపు ప్రాంతాల ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## – సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

## – కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లిన ముంపు బాధితులు: న్యాయం చేస్తానన్న కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మనం ప్రతినిధి):** ముంపు ప్రాంతాల ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ, చర్ల మండలం గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలైన గుంపున గూడెం కేశవాపురం కొత్తపల్లి ఆనంద కాలనీ లింగాపురం గ్రామాల ప్రజలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మంగళవారం తరలి వచ్చారు. గోదావరి వచ్చిన ప్రతి సంవత్సరం అనేక సందర్భాలలో ముంపు బాధితులు అందరికీ ఎత్తైన ప్రదేశాలలో ఇంటి స్థలాలు నిర్మిస్తామని ప్రభుత్వం అధికారులు హామీలు ఇచ్చారు కాని, ఇచ్చిన హామీలను అమలు చేయని కారణంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి సుమారు 300 మంది తరలి వచ్చారు. ప్రదర్శన నిర్వహించిన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ మెమోరాండం సమర్పించారు . ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా వరద ముంపు బాధితులకు ఎత్తైన ప్రదేశాలలో ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇండ్లు నిర్మిస్తామని ప్రభుత్వం అధికారులు ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని ప్రస్తుతం చర్ల మండల కేంద్రంలో ఉన్న 117 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో పై గ్రామాలకు చెందిన ప్రజలు చిన్నచిన్న తుప్పలు తొలగించి నిండు నిర్మాణం చేసుకున్నామని, ఆ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి సర్వే చేసి వరద ముంపుకు గురవుతున్న వాస్తవ బాధితులకు ప్రతి కుటుంబానికి 5 సెంట్లు చొప్పున ఇంటి స్థలము కేటాయించి గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరు చేసి, బిల్లలు మంజూరు చేయాలని బాధితుల తరపున కోరారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ అధికారులతో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పొడుపుగంట సమ్మక్క ఆధ్వర్యంలో జరిగిన



సభలో వరద ముంపు బాధితుల గ్రామ ప్రజలను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ,చర్ల మండల కేంద్రంలో ఇప్పటికే నివాసం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ స్థలంలో ఉంటున్న పేదలందరికీ ప్రభుత్వం సర్వే చేసి స్థలాలు కేటాయించాలని మహాలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి పేదలకు నిరాశ మిగులుతుందని ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు పేదలకు న్యాయం జరగకపోతే వారి తరపున సిపిఎం పోరాడుతుందని తెలిపారు ఇంటి స్థలాలు లేక వరదలు వచ్చిన ప్రతి సందర్భంలో పేదల ఇబ్బందులకు గురవుతున్నారని ఇందులో ప్రధానంగా గిరిజనులు దళితులు బలహీన వర్గాలకు చెందిన పేదలు ఉన్నారని వారందరికీ న్యాయం చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్,సిపిఎం మండల నాయకులు మచ్చా రామారావు, పొడుపుగంటి సమ్మక్క పామర్ బాలాజీ, శ్యామల వెంకట్, పూనెం సత్యనారాయణ, కుర్సం రాంబాబు, గుద్దేటి రాణి, ఇసంపల్లి భద్రకేళి, గోపమ్మ, పాల్గొన్నారు

# రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోండి

## – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మనంప్రతినిధి):** సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు,చెక్ బౌన్స్, మనోవర్తి, మోటరు వాహన ప్రమాద కేసులు, ఇ- పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు బ్యాంకు ప్రిలిటిగేషన్



కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపాక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించు కోవడం ద్వారా డబ్బు, సమయం మరియు ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

# బిజెపి అధ్యక్షున్ని నియమించండి

**ఇల్లందు, ఆగస్టు 29 (మనం న్యూస్):** బిజెపి శాఖ అధ్యక్షుడిగా పార్టీని జాగృతం చేసి గట్టి పోటీని ఇవ్వగలిగిన స్థాయి కలిగిన వ్యక్తిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని మిగతా పార్టీల లో ఆయారాం గాయారాం అనే వ్యక్తులను నియమించోద్దని ఇల్లందు బిజెపి నాయకులు మంగళ



వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సస్పెండ్ చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష భాధ్యత ఖాళీగా ఉంది, రాబోయే ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే పార్టీ నష్టపోయిన పరిస్థితిని సరిదిద్దే శక్తి గల సమర్థ నాయకుడికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గతంలో3 సార్లు సస్పెండ్ అయిన వాడు, మొన్నీ మధ్య పార్టీలో చేరిన వాళ్ళు, కేవలం పార్టీ సొమ్ము తినడానికే పార్టీలో చేరిన వాళ్ళు, ఏ అవకాశం దొరికినా ఎంతో కొంత గిట్టుబాటు చేసుకున్న వాడు, పట్టుమని పదిమంది కార్యకర్తలు లేని సీనియర్లు ఈ లిస్ట్ లో ఉన్నారని రాష్ట్ర పార్టీ క్షేత్ర స్థాయిలో సర్వే చేసి మాత్రమే ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అనుభవం, సమర్థత,పార్టీ నిబద్ధత కలిగిన వ్యక్తి నీ నియమించి పార్టీ నీ కాపాడవలసిన అవసరం ఉందన్నారు. గతంలోనే ఒత్తిడి,పైరవీ తో ఒక అసమర్థున్ని నియమించి తప్పు చేశారని, దీని వల్ల జిల్లాలో పార్టీకి ఎంతో నష్టం జరిగిందని, క్షేత్రస్థాయి పట్టు,అవగాహన ఉన్న వ్యక్తి కి భాధ్యత ఇచ్చి పార్టీని కొంత ప్రక్షాళన చేయాలని కోరారు.

# కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మనం ప్రతినిధి):** వ్యవహారిక భాషా ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం,మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సింగరేణి ఉన్నత



పాఠశాల కొత్తగూడెం నందు విద్యార్థులలో అవగాహన కల్పించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ప్రభాకర్ రావు తెలుగు భాష గొప్పతనాన్ని మాధుర్యాన్ని మాతృభాషలో విద్యాబోధన అర్థవంతంగా ఉంటుందని దేశభాషలందు తెలుగు లెస్స అన్న కృష్ణదేవరాయల వచనాలని విద్యార్థులకు గుర్తు చేస్తూ అన్య భాషలు అభ్యసించిన మాతృభాష తెలుగుని మరువకూడదని, నిత్యం క్రీడల్లో పాల్గొనడం వలన శరీర దారుఢ్యం కండపుష్టి పెరిగి శారీరక వ్యాయామం జరుగుతుందని విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సన పల్లవి సింధు తెలుగు భాష గొప్పతనం గురించి గీతాలు ఆలపించారు. కీర్తన ఆలియా తెలుగు భాష పద్యాలను ఉపన్యాసాన్ని చక్కగా విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు తెలుగు భాష క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పిరమిడ్స్ తో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమములో తెలుగు ఉపాధ్యాయురాలు సీర ప్రసన్న, స్వర్ణకుమారి, సుజాత, సరస్వతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య పాల్గొన్నారు.

# రహదారి పనులు తక్షణం చేపట్టాలి

**భద్రాచలం ,ఆగస్టు 29 (మనం న్యూస్):** దుమ్ము గూడెం మండలంలో రహదారుల వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం ఆర్అండ్బి అధికారులు తక్షణమే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా



అధ్యక్షులు కనుబుద్ది దేవా డిమాండ్ చేశారు. మంగళవారం పెద్ద నల్లబల్లి గ్రామంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడాతు నిత్యం రద్దీగా ఉండే పర్ణశాల రహదారి మార్గంలో ఇసుక లారీలను అనుమతించకుండా చూడాలని, ఇసుక లారీల కారణంగానే రహదారులు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. మండలంలోని నరసాపురం, తూరుబాక, ములకపాడు ప్రాంతాలలో రహదారులు ధ్వంసమై ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. రహదారులు కొద్దిమేర ధ్వంసం అయినప్పుడే అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఉంటే నరసాపురం గ్రామంలో ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఓ విద్యార్థి వికలాంగుడు అవ్వాల్సిన పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేకల నరేంద్ర,నాని, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకై మంత్రి ఎర్రబెల్లికి వినతి

**పెద్దవంగర : ఆగస్టు 29, (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రమైన ఎక్స్ రోడ్డును నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరుతూ వినతి పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా ఎక్స్ రోడ్డు ప్రజలు మాట్లాడుతూ పెద్దవంగర ఎక్స్ రోడ్డులో నివసించే ప్రజలకు గ్రామపంచాయతీ దూరం దాదాపు రెండున్నర కిలోమీటర్లు కావడంతో వృద్ధులు, వితంతువులు, రేషన్, పెన్షన్ దారులకు చాలా ఇబ్బంది అవుతుందని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ ఏర్పాటు చేసే అంత జనాభా కూడా ఎక్స్ రోడ్డు దగ్గర నివసిస్తున్నారని, మంత్రికి వివరించారు, దానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందించి పెద్దవంగర ఎక్స్ రోడ్డును నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు,కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనపురం రవి, వార్డు సభ్యులు ఎడ్ల సతీష్ రెడ్డి, ధర్మరపు యాకయ్య, గ్రామస్తులు బాలాజీ, నారాయణ,రాజు, వేణు, రాజశేఖర్, వెంకట్ రెడ్డి, శ్రీను, చంద్రమౌళి,నివాస్, సోమన్న, నారాయణ, మధుసూదన్ రెడ్డి, గుంశావళి, సంసోద్దీన్, పవన్, రామ్మూర్తి, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, నాగన్న, మల్లేష్, కుమార్, చెన్నయ్య, రమేష్, అనిల్, రాజు, కృష్ణ, పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ కర్తవ్యం
### ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

**మహబూబాబాద్ ఆగస్టు 29 (మనం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారమే టిఆర్ఎస్ కర్తవ్యం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మ హబూబాబాద్ పట్టణంలోని 15, 16 వార్డు గిరిప్రసాద్ నగర్ కాలనీల్లో సంబంధిత అధికారులతో కలిసి ఎంఎల్ఏ పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మేజర్ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి వాటి సరిపడా నిధులు ఇచ్చి సుందరీ కారణ గా పనులు చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ సీఎం కేసీఆర్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్,మార్నేని వెంకన్న , ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్ ,, ఏఈ సురేష్ , గోగుల రాజు, డౌలాగర్ శంకర్, శివకుమార్ గారు, జన్ను మహేందర్ , తదితరులు ఉన్నారు..



## నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న దుకాణాలకు జరిమానా
### వస్త్ర సంచులను ప్రోత్సహించాలిః కమిషనర్ పి సరస్వతి

**తొర్రూర్, ఆగస్టు 29 (మనం న్యూస్):** ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించారు. వారికి సుమారుగా 1500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజం గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో . హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ బిల్ కలెక్టర్ వెంకన్న. జవాన్ వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు
### రైతు వ్యతిరేక విధానాలపై పోరాటంకు సిద్ధంకండి
### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరామలు

**మహబూబాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్) :** ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల గోస బిజెపి భరోసా పేరా బహిరంగ సభ ఏర్పాటు చేయడం రైతులను మోసం చేయడానికి పెట్టిన సభ అని, బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం మహబూబాద్ లో జరిగిన సమావేశంలో రాములు మాట్లాడుతూ. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడం కోసం చేయాల్సిన ప్రయత్నాలు అన్ని చేసిందని, ఢిల్లీలో రైతుల పోరాట ఫలితంగా తాత్కాలికంగా ప్రభుత్వం వెనుక తగ్గిందని తెలిపారు. తిరిగి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని కోరారు. ఢిల్లీ రైతుల పోరాట సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కేంద్ర మంత్రి తన కారుతో రైతులను చంపించిన మంత్రిపై కనీస చర్యలు కూడా తీసుకోలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయలేని బిజెపి రైతుల గురించి మాట్లాడమంటే తలారి ఉరి గురించి సుద్దులు చెప్పినట్టు ఉంటుందని తెలిపారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం మనలేదని ఆయన అన్నారు. బిజెపి అమలు చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో రైతులు, కూలీలు, కార్మికులు కలిసికట్టుగా తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునగంటి రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్లు పాల్గొన్నారు.



## దేశ చరిత్ర లొనే గొప్ప ముఖ్యమంత్రి కె సి ఆర్..
### –డోర్నకల్ లో రెడ్యానాయక్ గెలుపు ఖాయం : పిఏసియస్ ఛైర్మెన్ సంపేట రాము

**దంతాలపల్లి, ఆగస్టు 29(మనం న్యూస్) :** దేశంలో ఏక్కడ లేని, ఇవ్వని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇస్తున్నారని పి ఏ సి యస్ ఛైర్మెన్ సంపేట రాము అన్నారు మంగళవారం మనం న్యూస్ తో మాట్లాడుతూ డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానాయక్ గెలుపు కాయం అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పతకాలు అందిస్తుందని అన్నారు, దళితులకు దళిత బంధు, గృహాలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు,డబులు బెడ్రూం లు,వికలాంగులకు3 వేల నుండి 4 వేల కు పెన్షన్లు పెంచడం, అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి,కాళేశ్వరం,ఇరవై నాలుగు గంటల విద్యుత్ ను రైతులకు అందిస్తూ,రైతు బంధు,రైతు బీమా,రుణమాఫీ లాంటి పథకాలు ప్రజలకు అందస్తూ దేశ చరిత్ర లొనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని సగౌరవంగా తెలంగాణా ప్రజలు చెప్పుకోవాలని అన్నారు. రైతు కుటుంబం లో పుట్టి రైతన్నల సాధక బాధకాలు తెలిసి రైతు సంక్షేమమే ధ్యేయం గా ఆయన పనిచేస్తున్నారని అన్నారు,మరల ఈ ఎన్నికల్లో మల్లి వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఇన్ని మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నాందుకు ప్రజలు బి ఆర్ యస్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి
### సమగ్ర శిక్ష మహబూబాబాద్ జిల్లా జాక్ ఆధ్వర్యంలో ధర్నా

**మహబూబాబాద్ ఆగస్టు 29 (మనం న్యూస్) :** రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ మంగళవారం రాష్ట్ర సమగ్ర శిక్ష య్ యూ ని య్ ్ న్ అదేశానుసారం జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు ర్యాలీ , ధర్నా కార్యక్రమం ను సమగ్ర శిక్షా మహబూబాబాద్ జిల్లా జాక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా జాక్ అధ్యక్షుడు మహంకాళి వీరన్న, ప్రధాన కార్యదర్శి బానోతు రవి అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రం లో ధర్నా ను నర్సింహులపేట పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శి లు పూర్ణ చందర్, కొండా సంజీవ లు , టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శ్రీశైలము , ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ , సందర్శించి సంఘీభావం తెలిపారు.అనంతరం పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు పూర్ణచందర్ మాట్లాడుతూ. విద్యా శాఖ లో కీలకమైన బాధ్యతలను, పనులను సమగ్ర శిక్షా లో పని చేస్తున్న ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, టాటా ఎంట్రీ ఆపరేటర్, సీఆర్పీ లు, మెసెంజర్ లు నిర్వహించడం లో వీరి పాత్ర చాలా కీలకం అని అన్నారు. కావున వీరికి సమాన పనికి సమాన వేతనం, అలాగే కనీస వేతనం అమలు, మహిళా ఉద్యోగిని లకు ప్రసూతి సెలవుల తో కూడిన వేతనం , చైల్ కేర్ శెలవులు , అందరినీ రెగ్యులర్ చేయాలని యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సీఆర్పీ లు, ఎం ఐ ఎస్ ఓ కోఆర్డినేటర్ లు, టాటా ఎంట్రీ ఆపరేటర్లు లు, మెసెంజర్ లు , వివిధ ఉపాధ్యాయులు యూనియన్ బాధ్యులు ,తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**పెద్దవంగర , ఆగస్టు 29, (మనం న్యూస్):** పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదురు సైదులు తండ్రి ఈదురు వెంకటాద్రి(70) అనారోగ్యం కారణంగా సోమవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి మంగళవారం రోజున వెంకటాద్రి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.